RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

శుక్రవారం, మే 13 2025 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 242

## సింగరేణి సంస్థ కీలక నిర్ణయం..

**ఖమ్మం జిల్లా** సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకు ంది. వారి కుటుంబాలకు నమ్మకం, భరోసా కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ తెలిపింది. ఇంతకు సంస్థ తీసుకున్న నిర్ణయం ఏంటంటే.. కార్మికుల కోసం ఆ సంస్థ మరో బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీని ప్రకారం ఇకపైన సింగరేణి కార్మికులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే.. వారి కుటుంబాలకు రూ. 1.25 కోట్లు పరిహారం అందించ నుంది. ఈమేరకు బుధవారం నాడు సింగరేణి సంస్థ.. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ.. ఇది అత్యద్భుత నిర్ణయమని ప్రశంసించారు. ప్రమాదవశాత్తు కార్మికులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చాం అని తెలిపారు. అయితే ఇప్పటికే సింగరేణి సంస్థ.. కార్మికుల కోసం కోటి రూపాయల బీమా పథకాన్ని అమలు చేస్తుంది. ఇప్పుడు తీసుకువచ్చిన రూ. 1.25 కోటి బీమా పథకం.. దీనికి అదనం అని సీఎండి బలరామ్ వెల్లడిం చారు. అంతేకాక మిగిలిన బ్యాంకులతో పోలిస్తే.. పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రమాద బీమా మొత్తాన్ని రూ. 1.25 కోట్లు ఇచ్చేందుకు అంగీకరి ంచిందని తెలిపారు.

# అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విమానం..

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 242 మంది మృతి- కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ

**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు లేరని అహ్మదాబాద్ పోలీసు కమీషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు.ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు.ఆ విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమానం కూలింది. అయితే ఆ కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధి ంచిన పూర్తి సమాచారం అందాల్సి ఉన్నది. ఎయిర్ ఇండియాకు చెందిన విమానంలో .. మాజీ సీఎం రూపానీ లండన్ వెళు తున్నట్లు సమాచారం.ఫ్లయిట్ రేడార్ 24 తన ఎక్స్‌లో విమానం కూలిన ఘటన గురించి పోస్టు చేసింది. 08:08:51 సమయంలో తమకు చివరి సిగ్నల్ అందినట్లు పేర్కొన్నారు. టేకాఫ్ తీసుకున్న కొన్ని సెకన్లలోనే విమానం కూలి నట్లు చెబుతున్నారు. ఎయిర్ ఇండియా ఫ్లయిట్ 171 కూలినట్లు తెలుస్తోంది. ఆ విమా నం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తోంది.ఇక ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం గురించి తెలిసి నా హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాలకి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది వారి కుటుంబ విష్ణు ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారుఅయితే, ఈ ఘటనలో ఇప్పటి వరకు పలువురు మృతి చెందగా.. మరికొందరు గాయాలతో ప్రాణాలతో బయటపడ్డట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. ఇదే తరహాలో భారత్‌లో పలు విమాన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. 1988 అహ్మదాబాద్ విమానాశ్రయంలోనే ఇలాంటి ఘటనే జరిగింది. . రేపు జరగాల్సిన కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని కూడా క్యాన్సిల్ చేశారు.ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను అని ఎక్స్‌లో పేర్కొన్నారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్





తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది.ఎయిర్ ఇండియా ఫ్లయిట్ 171 కూలినట్లు ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు లేరని అహ్మదాబాద్ పోలీసు కమీషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నన్ను షాక్‌కి గురి చేసింది. మాటలు రావడం లేదు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను అని అక్షయ్ కుమార్ అన్నారు.

ప్రాణాలతో బయటపడిన వారికి తక్షణమే సాయం అందిచాలని కోరుకుంటున్నాను అని దిశా పటాని పేర్కొఇంది. బాధిత కుటుంబాలకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.

# విమాన ప్రమాదంపై

## చంద్రబాబు , రేవంత్, పవన్ కల్యాణ్ విచారం

**అహ్మదాబాద్** జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల వారు విచారం వ్యక్తం చేశారు."అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన చాలా బాధాకరం" అని చంద్రబాబు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు, ఈ ఘటన వల్ల ప్రభావితమైన స్థానిక నివాసితుల గురించి తాను ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారందరి కోసం తాము ప్రార్థనలు చేస్తున్నామని, ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకు ంటున్నట్లు ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డి అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్? ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి





ఎ. రేవంత్? రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంత ంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. "242 మందితో లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలే కున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై ( కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో మృతులకు దేశం బాసటగా ఉండాల్సినసమయంఇది" అని అయన అన్నారు.

## కొత్త మంత్రుల శాఖల పై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ..

## హోం శాఖ ఆయనకేనా..?

**హైదరాబాద్** తెలంగాణలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో.. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు ఏయే శాఖలు కేటాయిస్తారనే చర్చ సర్వత్రా ఆసక్తిని రేకెత్తించింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో విలేకరులతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరా బాద్‌కు తిరిగి వెళ్లగానే కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ద్వారా పరిపాలనలో మరింత దక్షత, సమర్థత సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద కీలకమైన 11 శాఖలు ఉన్నాయి. వీటిలో హోం, క్రీడలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ అభివృద్ధి, విద్య వంటి ముఖ్యమైన విభాగాలున్నాయి.స్వీకారం చేసి చేయనున్నట్టు తెలుస్తోంది.మంత్రి వర్గంలో ఛాన్స్ ఉన్న నేతల లిస్టుతో పాటు.. కొత్త కేబినెట్ కూడా వచ్చేసింది. ఎవరెవరికి ఏ శాఖ ఇస్తే బాగుంటుందో కూడా డిసైడ్ చేసేశారు. మీరూ ఓ లుక్కేసుకోండి.. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వారికి తన వద్ద ఉన్న ఈ శాఖల నుంచే కేటాయింపులు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఈ నిర్ణయం ముఖ్యమంత్రిపై ఉన్న అధిక పాలనా భారాన్ని తగ్గించడమే కాకుండా.. కొత్త మంత్రులకు కీలక బాధ్యతలను అప్పగించడం ద్వారా పరిపాలనా వ్యవస్థలో నూతన ఉత్తేజాన్ని నింపనుంది.శాఖల కేటాయింపు ఇలా ఉండే అవకాశం.



## భాగ్యనగరంలో దంచికొట్టిన వాన



**హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం తెల్లవారుజామున వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. దీంతో భాగ్యనగరం తడిసి ముద్దైంది. నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు బస్తీల్లో ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. సెల్లార్లు కూడా నీట మునగడంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొత్తంగా రాత్రి కురిసిన భారీ వర్షానికి నగర ప్రజలు అతలాకుతలం అయ్యారు.ఇక శేరిలి ంగంపల్లిలోని హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీ వద్ద అత్యధికంగా 148.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. లింగంపల్లి ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ వద్ద 114.3 మి.మీ., చందాన గర్‌లోని పీజేఆర్ స్టేడియం వద్ద 109.8 మి.మీ., గచ్చిబౌలిలో 81.3 మి.మీ. వర్షపాతం నమోదైంది.

## విమాన ప్రమాదం..

## విజయోత్సవసభ వాయిదా

**అమరావతి, జూన్ 12:** అహ్మదాబాద్ విమాన ప్రమాదంనేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను రేపటికి (శుక్రవారం) వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదం లో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడ ంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు (గురువారం) సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్య మంత్రి నిర్ణయించారు కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం.




కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు. లండన్‌లో ఉన్న కుమార్తె వద్దకు వెళ్తుండగా విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ సహా రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తూ ట్వీట్లు చేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం దిగ్భ్రాంతిని కలిగించింది :

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్‌లో బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే.. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని మేఘనీనగర్ ఘోడా సర్ క్యాంపు ప్రాంతంలో జనావా సాలపై విమానం కూలింది. ఈ ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిం చారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం దిగ్భ్రాంతిని కలిగించిం దన్నారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తు న్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటికే ఘటనాస్థలిలో ఉన్నాయి. 90 మంది చొప్పున మూడు బృందాలు



సహాయక చర్యల్లో నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. హుటాహుటిన అహ్మదాబాద్ తర లివెళు తున్నట్లురామ్మోహన్ నాయకుడు పేర్కొన్నారు.

## సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ

**హైదరాబాద్,** 2025-26 విద్యాసంవత్సరంలో 210 సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్‌ను ప్రారంభించేందుకు అనుమతిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించే విషయంలో సర్కారు, విద్యాశాఖ తీవ్ర ఆలస్యం చేశాయని, బడిబాట సమయంలోనే అడ్మిషన్లు స్వీకరించేవారమని ఓ టీచర్ వాపోయారు.ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) హాల్‌టికెట్లు బుధవారం విడుదలయ్యాయి. టెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారి హాల్‌టికెట్లను అధికారులు వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. టీచర్ వాపోయారు.

## ఒకే ఒక్కడు

# మృత్యుంజయుడు..

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో బతికిన 38 ఏళ్ల రమేశ్ విశ్వకుమార్

**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ఒకరు బతికినట్లు తెలుస్తోంది. 38 ఏళ్ల రమేశ్ విశ్వకుమార్ అనే వ్యక్తి ప్రాణాలతో ఉన్నారు. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ లో.. 11A సీటులో అతను కూర్చున్నట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విమాన ప్రమాదంలో 242 మంది మరణి ంచినట్లు ధ్రువీకరించినా.. రమేశ్ కుమార్ మాత్రం ఆ విమానం నుంచి గాయాలతో బయ టకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆ మృత్యుంజ యుడి వివరాలు మరిన్ని అందాల్సి ఉన్నది. విమానంలో ఉన్న ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి అతను దూకినట్లు భావిస్తున్నారు. ఆ మిరాకల్ ఘటనకు చెందిన ఓ వీడియో కూడా వైరల్ అవుతున్నది. అంబులెన్స్ వద్దకు రమేశ్ కుమార్ నడిచి వస్తున్న దృశ్యాలను రిలీజ్ చేశారు.



## తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారుడుని గుర్తించాలి.

**డా,నేతాజీ, పిడమర్తి రవి కి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలి.**



మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి కర్రె రమేష్ మాదిగ ౧- మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు %ఆ% అంబేద్కర్ దళిత యువరత్న అవార్డు గ్రహీత కర్రె రమేష్ మాదిగ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మలిదశ ఉద్యమంలో 125 కేసులను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి, కొట్లాడి, పోరాడి , సాధించిన, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్,, నేతాజీ, పిడమర్తి రవి గారికి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రె రమేష్ మాదిగ ప్రభుత్వాన్ని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమ నాయకుడు డా,, నేతాజీ, పిడమర్తి రవి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా తెలంగాణ విద్యార్థి జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజా ప్రతినిధులు,నాయకులను మేధావులను ప్రజా సంఘాలు,సబ్బండ వర్గాలను కలుపుకొని సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుడుని ప్రభుత్వం గుర్తించి పిడమర్తి రవి కి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు ఇవ్వాలని నామినేటెడ్ పోస్ట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని మాదిగ జేఏసీ మెదక్ జిల్లా కమిటీ తరుపున మరియు జిల్లాలోని మాదిగ ప్రజల తరుపున మాదిగ విద్యార్థి సంఘాల తరుపున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు,, గౌరవ,, రేవంత్ రెడ్డి గని కోరుతున్నాము.

# బాలిక పై లైంగిక దాడి కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1,000 రూపాయల జరిమానాలి



మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి గురువారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ...
రొయ్యల రాజు మల్లయ్య వయస్సు 35 సంవత్సరాలు అనే వ్యక్తి 27-08-2009 లో 2 వ తరగతి చదువుతున్న బాలిక సాయంత్ర సమయంలో వినాయక మడపం వద్ద ప్రసాదం తీసుకొని వస్తుండగా రాజు అనే వ్యక్తి ఒక స్కూల్ ను చూపించమని బాలికకు అడగగా రాజు వెంట వెళ్లగా స్కూల్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకువెళ్లి అరవకుండా నోట్లో గుడ్డ కుచ్చి లైంగిక దాడికి పలు పడ్డాడు. అట్టి వ్యక్తి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి అప్పటి రామాయంపేట్ సీఐ పి. విజయ్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరు పరుచగా ప్రస్తుత సీఐ వెంకట రాజా గౌడ్ సాక్షులను ప్రవేశపేట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి. జి. నీలిమ గారు ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన రొయ్యల రాజు అనే నేరస్థుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1 ,000/-రూ జరిమానా విదించినారు.నిందితుని వివరాలు రొయ్యల రాజు %వా/శీ% మల్లయ్య వయస్సు: 35 సంవత్సరాలు, కులంబీ ముదిరాజ్, వడ్డెర రామాయంపేట్ మెదక్ జిల్లాకేసు విచారణ అధికారులు:షేక్ ఫజల్ అహ్మద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెషన్స్ కోర్ట్ మెదక్ జిల్లా.లైసనింగ్ ఆఫీసర్:బి. విటల్ రవీందర్ గౌడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్:పి. విజయ్ కుమార్ సీఐ రామాయంపేట్ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్:వెంకట రాజా గౌడ్ సీఐ రామాయంపేట్ భూపాల్జి శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన జిల్లా ఎస్.పి డి.వి. శ్రీనివాస రావు

## నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ మేడ్చల్ బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డికి హవేలి ఘనపూర్ మండల శాఖ శాలువాతో సన్మానించడం జరిగింది



మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిది . మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సంకల్పం సహకారం చేసినటువంటి ఎగ్జిబిషన్ మెదక్ బిజెపి పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది . దీనికి ముఖ్య అతిథిగా వచ్చేటువంటి నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ మేడ్చల్ బిజెపి మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డికి హవేలి ఘనపూర్ మండల అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ వారికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దా మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఓబిసిఎల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణీత రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సుభాష్ గౌడ్ రాగి రాములు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.





మెదక్ జోన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి మెదక్ జిల్లా కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు311 మంజూరి పత్రాలను హౌసింగ్ పీడీ మాణిక్యం, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్ల కాలంలో కొంటి సాకులతో కాలం ఎల్ల తీశారే తప్ప మెదక్ నియోజకవర్గం అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు.ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ఇందిరమ్మ ఇల్లు అత్యంత నిరుపేదలకు మంజూరు చేస్తున్నామని సొంతింటి కల నెరవేర్చుకోవాలని తెలిపారు. మెదక్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు పోతుందని తెలిపారు. విద్యా, వైద్యం ప్రధాన అంశాలుగా చేసుకుని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, అందిస్తున్నామన్నారు ఇందుకుగాను రామాయంపేటలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## తొడుపునూరి రాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



చేగుంట జూన్ 12 మెదక్ టుడే న్యూస్ చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కోశాధికారి మరియు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ తొడుపునూరి రాజు మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మెదక్ లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో ఎన్నికలలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున తొడుపునూరి రాజును దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసినారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి అగ్రగామిగా

**నిలిపేందుకు విశేష కృషి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు**



చిన్న శంకరంపేట మండలం జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి గురువారం శంకరంపేట మండల కేంద్రంలో రాదేసేమ్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 420 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని అన్నారు.ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు .విద్యా ,వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఇతర ప్రజాప్రతినిధులుఇందిరమ్మగృహనిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నార

## మోడీ ప్రభుత్వం11 సంవత్సరాలు సంకల్పంతో సహకారం




**మోడీ ప్రభుత్వం11 సంవత్సరాలు సంకల్పంతో సహకారం చేసినటువంటి పథకాలు ఎగ్జిబిషన్ మెదక్ బిజెపి పార్టీ ఆఫీసులో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యేండల లక్ష్మీనారాయణ మేడ్చల్ బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు**



మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి %ళి8:45 ్రావీ, 6/12/2025ఠ% ం91 95509 76743: గురువారం రోజు మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సహకార కార్యక్రమాలు మరియు జిల్లా నిపుణుల సమావేశం , మరియు మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సంకల్పంతో సహకారం చేసినటువంటి పథకాల యొక్క ఎగ్జిబిషన్ కార్యక్రమం మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యులు యెండల లక్ష్మీనారాయణ , మరియు మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత , జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం ఎల్ ఎన్ రెడ్డి రెడ్డి శ్రీనివాస్ గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ రాగీ రాములు , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కాశీనాథ్ , ఈ కార్యక్రమాల జిల్లా కన్వీనర్ రాములు నాయక్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సతీష్ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండా శంకర్ ,జిల్లా సీనియర్ నాయకులు వెల్మకన్న రాజేందర్ గారు, నారాయణ రెడ్డి రంజిత్ రెడ్డి సిద్ధి రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ప్రబారీలు, ఈ కార్యక్రమాల కన్వీనర్లు, కో కన్వీనర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**ఈరోజు వరకు 80,045 రైతుల నుండి 3,19,460,480 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ**
**701 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ**
**488 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసుకుని ముగించడం జరిగింది.**
**10 సెంటర్లలో మాత్రమే ప్రస్తుతం కొనుగోలు నిర్వహించడం జరుగుతుంది**
**ముగింపు దశలో జిల్లా లో కొనుగోలు కేంద్రాలు**
**జిల్లా లో సాఫిగా సాగుతున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ**
**హర్షం వ్యక్తం చేసిన రైతంగం**
**భాగస్వామ్యం అవుతున్న అధికారులకు అభినందనలు**
**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి రాష్ట్రం లో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రైతన్నలకి అండ దండ గా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని అదనపు కలెక్టర్ నగేష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచనలు సలహాలతో జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా జరుగుతుందని ముగింపు దశలో కొనుగోలు ప్రక్రియ ఉందని తెలిపారు.గత ఏప్రిల్ 18 వ తేదీ న జిల్లా ల్లో సన్న రకం కి 92 దొడ్డు రకం కి 406 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు మొత్తం 498 కేంద్రాల ద్వారా 3,19,460,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని...701 కోట్ల రూపాయలు రైతుల ఖాతా లో జమ488 సెంటర్లు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందన్నారు.కేవలం 10 కొనుగోలు సెంటర్లలో మాత్రమే రన్నింగ్ జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇందులో భాగస్వామ్యం అవుతున్న ప్రతీ ఒక్క అధికారిని అదనపు లెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు లిజిల్లా లో కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేందుకు తీసుకొన్న చర్యల గురించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు.. ముందస్తుగా ఏర్పాట్ల పైన తగిన శిక్షణ ఇచ్చాం అన్నారు.రైతులకు సరిపడా టార్పలిన్లు అందజేశాం అని చెప్పారు.వడ్లు తూర్పారా పట్టేందుకు అవసరమగు అధునాతన ఆటోమేటిక్ యంత్రాలను అందుబాటులో ఉంచాం అని తెలిపారు.తగినన్ని గొనె సంచులు సరఫరా చేయడంతో పాటు..ధాన్యం రవాణా చేయుటకు సరిపడా లారీలు ఏర్పాటు చేసాం జిల్లా స్థాయి అధికారులు నేరుగా కొనుగోలు కేంద్ర ఇంచార్జులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన జరిగిందన్నారు.వాట్సప్ గ్రూపులో రోజువారీగా వాతావరణ సూచనలు చేస్తూ రైతులను అప్రమత్తం చేసాం అని పేర్కొన్నారు.ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా సంబందిత మండల తహసిల్దార్ నుంచి మొదలుకుని జిల్లా స్థాయి అధికారులు కేంద్రాలు సందర్శించి ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా తగు ఆదేశాలు ఇచ్చాం అని తెలిపారు.ప్రతీరోజు పర్యవేక్షణ లు , టెలీకాన్ఫరెన్స్ , గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేసినట్లు వివరించారు.మిల్లుల వద్ద దిగుమతులను రోజువారి పర్యవేక్షణ చేపించడం జరిగిందన్నారు.గన్ని బ్యాగుల సరఫరా,ధాన్యం రవాణా , సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవడం జరిగిందని.ప్రతిరోజు కొన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తూ వారికి తగిన సూచనలు ఇచ్చాముప్రభుత్వ ఆదేశాలను తూ. చ తప్పకుండ అమలు చేస్తూ... రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ.. గతం లో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థాయిలో ఈ సీజన్ లో కేంద్రాలకు వచ్చిన ప్రతీ గింజను కొనుగోలు లిఅదనపు కలెక్టర్లినగేష్ తెలియజేసారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా... మధ్య దళారులకు బలి కాకుండా..ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర కు పంట ను అమ్ముకున్నామని అటు%అ% రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు

## చేగుంట కన్యకా పరమేశ్వరి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



చేగుంట జూన్ 12 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలంలో కన్యక పరమేశ్వరి గుడిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు గురించి డబుల్ బెడ్ రూమ్ గురించి మాట్లాడడం జరిగినది. ఇందిరమ్మ ఇండ్లు ఈరోజు ఆరోజు అని అధికారులు ప్రజలను చాలా విధాలుగా ఇబ్బంది పెడుతున్నారు. అధికారులకుఎవరికి ఇయ్యాలనో కూడా అర్థం కావడం లేదు 60 గజాలే ఉండాలి ఒక గజం ఎక్కువ ఉన్నా ఇల్లు కట్టడం కట్టనివ్వడం లేదు.ఇలా చాలా ఇబ్బంది పెడుతున్నారు. ఇక మనకు ఉన్న మంత్రులు కూడా ఎవరు అనేది కూడా సరిగా ప్రజలకు తెలియడం లేదు. ఉన్న మంత్రి ఏమో సంగారెడ్డిలో, ఇన్చార్జి మంత్రి ఏమో వరంగల్లో ఉంటారు.ఇక ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ పాటించడం లేదు. ఇదేనా ప్రభుత్వం అని ఎదవ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మంచిగట్ల శ్రీనివాస్. పట్టణ అధ్యక్షులు. ఎర్ర యాదగిరి. మాజీ జెడ్పిటిసి మూదం శ్రీనివాస్. మండల యూత్ ప్రెసిడెంట్ అన్నం రవి. డిష్ రాజు. విశ్వేశ్వర్. శ్రీకాంత్ యాదవ్. పట్నం తనేశ

RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శుక్రవారం, జూన్ 13 2025

## మెదక్ లో సైనిక్ స్కూల్ కోసం రక్షణ సహాయ మంత్రి సంజయ్ సేతు ని ఢిల్లీ లో కలిసి విన్నపం చేసిన మనమెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఢిల్లీ లో సంజయ్ సేతు రక్షణ శాఖ సహాయ మంత్రి వర్యులను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కలిసి రాష్ట్ర నికి రావాల్సిన సైనిక్ స్కూల్ ఏర్పాటు విషయం మాట్లాడారు, అలాగే మరికొన్ని సంక్షన్ చేయాలి అందులో మెదక్ జిల్లా కు ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి అని విన్నవించారు,



## గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రాండ్ విటారా వాహనాలకు ప్రాధాన్యత.

### నెక్సా కంపెనీ గ్రాండ్ విటారా లాంచ్ చేసిన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి..



**తూప్రాన్**
: గ్రామీణ ప్రాంతాల్లోనూ నెక్స గ్రాండ్ విటారా వాహనాలకు కొనుగోలు చేస్తున్నారని ప్రజలకు అందుబాటు ధరలోనే నాణ్యతతో కూడిన వాహనాలను నెక్ష కంపెనీ అందిస్తుందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు... గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నెక్సా గ్రాండ్ విటారా అధునాతన వాహనాన్ని ఆవిష్కరించారు.. అనంతరం కేక్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ జీకే రోశయ్య రిలేషన్షిప్ మేనేజర్ రాముని గారి తరుణ్ గౌడ్, బిజెపి నాయకులు జానకిరామ్ గౌడ్ తాటి విట్టల్, మధు తదితరులు పాల్గొన్నారు..

## తూప్రాన్ మండల బిజెపి నూతన కమిటీ ఎంపిక: మండల అధ్యక్షుడు పిట్ల పోచయ



**తూప్రాన్**
తూప్రాన్ మండల బిజెపి కమిటీని ప్రకటించినట్లు మండల బిజెపి అధ్యక్షులు ఇట్లు పోచయ్య తెలిపారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మండల కమిటీని ప్రకటించినట్లు చెప్పారు బిజెపి, మండల ఉపాధ్యక్షులు గా సీత నరేష్ యాదవ్, శేఖర్ నాయక్,ఉప్పరి నర్సింలు, దాచారం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గా పిట్ల చంద్రశేఖర్ ముదిరాజ్, అంబటి మహేష్, కార్యదర్శులు గా తలారి నాగరాణి, తౌంట సతీష్, రాందాస్, చుక్క రాము, పొగాకు శేఖర్ తో పాటు 34 మంది కార్యవర్గ సభ్యులను ప్రకటించినట్లు చెప్పారు .

## విద్యార్థులు చదువుపై దృష్టి పెడితే మంచి ఫలితాలు వస్తాయి జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్

### విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేసిన సీఐ గడ్డం మల్లేష్

**కుత్బుల్లాపూం**
విద్యార్థులు చదువుపై దృష్టి పెడితే మంచి ఫలితాలు వస్తాయని జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ అన్నారు. గురువారం వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం అయిన సందర్భంగా, మొదటిసారిగా పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ తరఫున ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలో విద్యపై దృష్టి పెడితే మంచి ఫలితాలు రావడమే కాకుండా ఉన్నతమైన స్థానానికి చేరుకోగలుగుతామన్నారు. అప్పుడే విద్యార్థులు కన్న తల్లిదండ్రులు, చదువుకున్న పాఠశాల, మనం ఉన్న ఊరికి కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన వాళ్ళం అవుతామని



అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 525 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పోతాన్ పల్లిలో 20 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల అందజేత



### పంచాయతీ కార్యదర్శి అశోక్...

**తూప్రాన్,మాసాయిపేట**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మాసాయిపేట మండలంలోని పోతాన్ పల్లి గ్రామానికి చెందిన 20 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ లు పంచాయతీ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్హతలు కలిగిన బాలసాయి జయ, బాలసాయి లక్ష్మి, బాలసాయి అన్నపూర్ణ, బర్రె సులోచన, బర్రె లక్ష్మీ , దేవోల్ల ప్రమీల, దాతర్ పల్లి శంకరవ్వ, మర్కంటి కృప, షాహిన్ బేగం, దాతర్ పల్లి శ్యామల, బర్రె శిరీష, దేవోళ్ళ యాదమ్మ, గూళ్ళ నవనీత, తలారి లక్ష్మి, సిరిసిల్ల నాగమణి, దేవుళ్ళ సత్తమ్మ,, అరికెల పోచవ్వ, గుర్రం లక్ష్మీ నరసవ్వ, బజారు లలిత, ఎర్ర మమత లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు జగన్ గౌడ్, అంజిరెడ్డి, శ్రీకాంత్, దుర్గం ఎల్లమ్మ, మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, గ్రామస్తులు జగన్, కేతావత్ శ్రీను, నాగులు, పెంటయ్య, రాజయ్య, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## చేగుంట ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం 20వ వార్షికోత్సవ వేడుకలు

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**చేగుంట జూన్ 12 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణం పూర్తిచేసుకుని 20 సంవత్సరాలు పూర్తి కావడంతో 20వ వార్షికోత్సవ వేడుకలు అష్టకాల నరసింహరామ శర్మ దివ్య ఆశీస్సులతో మూడు రోజులుగా ఘనంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి, నేడు చివరి రోజు అమ్మవారికి 56 రకాల వివిధ రకాల పిండి వంటలతో తయారుచేసిన తీపి పదార్థాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు, శివపార్వతుల కళ్యాణం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు, 20 వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, దిల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్తా, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ గుప్తాలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా అష్టకాల విద్యా మనోహర్ శర్మ, నాగరాజు శర్మ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెరగాలని దేవాలయ అభివృద్ధి ఇంటింటాయ్ అనే విధంగా 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరిలో భక్తి భావనతో పాటు దానధర్మాలు కూడా కలిగి ఉండాలని వారన్నారు, అమ్మవారి కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలందరిపై కూడా ఉండాలని వారన్నారు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిన్నర కావస్తున్న అభివృద్ధి మాత్రం ఎక్కడ ఏది జరగలేదని పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలై సొంత డబ్బులు పెట్టి పనులు చేస్తే ఇప్పటికీ బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఏది కూడా కరెక్ట్ గైడెన్స్ లేదని ఇందిరమ్మ ఇల్లు ఎవరికి వస్తుందో కూడా తెలవని పరిస్థితి నెలకొంటుందని ప్రజలంతా అయోమయంలో పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తి అయిన ఇప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నగేష్, దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, బచ్చు రమేష్, రాఘవ, మహేష్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి రఘురాములు, అయిత పరంజ్యోతి, బాలేశం, హనుమయ్య,

## పేదవారి సొంతింటి కల నెరవేర్చి ఇండ్ల పట్టాలను అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**చేగుంట జూన్ 12 మెదక్ టుడే న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట మండలం చేగుంట గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు సుమారు 50 ఇందిరమ్మ ఇళ్ల పట్టాల మంజూరు పత్రాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డిఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్ల నవీన్ కుమార్, పంపిణీ చేశారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ 10 సంవత్సరాల తరువాత ఇళ్ల ఎల్లపుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు పట్టాలు ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, గారికి జిల్లా ఇంఛార్జి




మంత్రి వర్యులు కొండ సురేఖ, గారికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గారికి ఎల్లపుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నగేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్ల నవీన్ కుమార్, స్టాలిన్ నర్సింలు, కురుమ లక్ష్మి, ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత పరంజ్యోతి సంద్రుగు శ్రీకాంత్, పుర్ర ఆగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ నాయక్,%ూ% సెల్ అధ్యక్షులుఫకీర్‌నాయక్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్ పంపిణి చేసిన కలెక్టర్ రాహుల్ రాజు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ రాజు, ఆర్డీవో.

**మనోహరబాద్**
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం లో పర్యటించి మనోహరాబాద్ లో గల ఐటీసీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని సూచించారు. చెట్లు నరికితే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. వన మహోత్సవం సందర్భంగా గురువారం నాడు ఆయన మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అన్ని





రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగం కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం రంగాయిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసి పాఠశాలను తనికి చేసి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ అనంతరం అధికారులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రంగాయిపల్లి లో ఏర్పాటు చేసిన భూ బారతి రెవెన్యూ సదస్సు ను సందర్శించి అధికారులను వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి ఐటీసీ పరిశ్రమ యజమానులు,,తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీఓ కృష్ణ మూర్తి,ఆర్ఐ దిక్షిత్,మరియు ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ పరిశ్రమాలో 1000 మొక్కలు నాటిన కలెక్టర్ రాహుల్ రాజు

### పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

**మనోహరబాద్** ర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం లో పర్యటించి మనోహరాబాద్ లో గల ఐటీసీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని సూచించారు. చెట్లు నరికితే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. వన మహోత్సవం సందర్భంగా గురువారం నాడు ఆయన మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పరిధిలోని



ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగం కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం రంగాయిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసి పాఠశాలను తనికి చేసి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ అనంతరం అధికారులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రంగాయిపల్లి లో ఏర్పాటు చేసిన భూ బారతి రెవెన్యూ సదస్సు ను సందర్శించి అధికారులను వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి ఐటీసీ పరిశ్రమ యజమానులు,,తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీఓ కృష్ణ మూర్తి,ఆర్ఐ దిక్షిత్,మరియు ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ షెడ్డు నిర్మాణం - అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహాయి

**కీసర మండల**
మేడ్చల్ జిల్లాలోని నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈస్ట్ గాంధీనగర్ కాలనీలోని ప్రధాన రహదారి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం జరుగుతుండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రాంపల్లి నుండి ఘట్‌కేసర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఈ నిర్మాణం చేపట్టబడింది. ఈస్ట్ గాంధీనగర్ కాలనీ ప్రధాన రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, నాగారం మున్సిపల్ సిబ్బంది దృష్టికి రాకపోవడం లేదా వారికి ముడుపులు అందినాయా అని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాలపై నాగారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముడుపులకు అలవాటు పడి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అక్రమ కట్టడం దారులకు సహకరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు





తీసుకొని వారి బాధ్యతల నుండి తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## స్కూల్ పున ప్రారంభోత్సవం రోజునా విద్యార్థులకు పుస్తకాలు ,యూనిఫార్మ్స్ పంపిణీ..



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వా ఘనత

**కీసర మండల**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి జిల్లా పరిషత్ హై స్కూల్లో మండల పరిషత్ స్కూల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినా స్కూల్ పున ప్రారంభోత్సవ మొదటి రోజే పుస్తకాలు మరియు యూనిఫామ్స్ పంపిణీ పంపిణి చేశారు. మొట్ట మొదటి సారి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఈ విధంగా పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టినా ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుంది అని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. స్కూల్ హెడ్మాస్టర్ రాములు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోన్ శ్రీనివాస్ గౌడ్, షేక్ గౌస్ , స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది...

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శుక్రవారం, జూన్ 13 2025

# గన్ తో బెదిరించి ఐదు లక్షలతో ఉడాయించాడు.. కొంపల్లి లో ఘరానా దొంగతనం



**కుత్బుల్లాపూర్, జూన్12:** హైదరాబాద్‌లోని కొంపల్లిలో ఘరానా దొంగతనం జరిగింది. కిరాణాషాపులోకి వెళ్లిన ఓ దుండగుడు గన్ చూపించి.. రూ.5లక్షల నగదు, సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లాడు. కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న లక్ష్మీ కిరణ జనరల్ స్టోర్ లో ఈ దొంగతనం జరగడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన మోటూరి సాయిబాబా కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం వైపునకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న లక్ష్మీ కిరాణా జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి అమ్మకాల ద్వారా వచ్చిన రూ.5లక్షల నగదుతో పాటు సెల్‌ఫోన్‌ను బ్యాగులో పెట్టుకుని షాపు మూసివేసేందుకు సిద్ధమయ్యాడు. ఇంతలో అకస్మాత్తుగా స్కూటీపై వచ్చిన ఇద్దరు ఆగంతకులు హెల్మెట్ ధరించి, ముఖానికి మాస్క్ పెట్టుకుని షాపులోకి వచ్చారు. షాపు యజమాని దగ్గరకు వెళ్లి గన్ చూపించి బెదిరించి, అతని వద్ద ఉన్న నగదు బ్యాగును లాక్కొని వెళ్లాడు. ఈ క్రమంలో షాపులో పనిచేస్తున్న సేల్స్‌బాయ్ పర్వేజ్ వారిని అడ్డుకోబోయాడు. కానీ వారి నుంచి తప్పించుకుని బయటకు వెళ్లాడు. అప్పటికే మరోవ్యక్తి షాపు బయట బైక్‌పై రెడీగా ఉండటంతో ఇద్దరూ కలిసి మున్సిపల్ కార్యాలయం వైపునకు పరారయ్యారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు గతంలో ఇదే షాపులో 10 లక్షల విలువచేసే సిగరెట్ ఇతర వస్తువుల అపహరణం ఇదే షాపులో గతంలోనూ ఓ దొంగతనం జరిగింది. దాదాపు రూ.10 లక్షల విలువ చేసే వివిధ రకాల వస్తువులతో పాటు సిగరెట్ డబ్బాలను ఎత్తుకెళ్లారు. రాత్రి షాపు ముందు డీసీఎం వాహనం నిలిపి గుట్టు చప్పుడు కాకుండా వస్తువులతో హుడాయించిన సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఇదే ప్రాంతంలో వరుస దొంగతనాలు, సెల్ ఫోన్లు, పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు దొంగలింపబడ్డాయని స్థానికులు చెప్పడం చర్చనీయాంశంగా మారింది.వరుస సంఘటనలతో ఉలిక్కిపడుతున్న కొంపల్లి ప్రజలుకొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజుల నుంచి వరుసగా దొంగతనాలు, మర్డర్, ఇతర వ్యవహారాలు జరగడం పట్ల స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దొంగతనం జరిగిన షాపు సమీపంలో ఉన్న వెనకాల వీధిలో సాయంత్రం సమయంలో మార్కెట్లో మర్డర్ జరగడం విదితమే. కాగా నిత్యం ప్రజలు, వ్యాపారస్తులు, కూలీలతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ వరుసల సంఘటనలు జరగడం పట్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటి వరుస సంఘటనలు జరగడం పట్ల పోలీస్ యంత్రాంగం నిఘా పూర్తిగా విఫలం చెందిందని స్థానికులు మండిపడుతున్నారు.

# 24 గంటల్లో 117 కొత్త కేసులు నమోదు
# మూడు మరణాలు



**ఢిల్లీ** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత 24 గంటల్లో 117 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7,154కి ఎగబాకింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం .. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,165 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,281 కేసులు, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 731, మహారాష్ట్రలో 615 కేసులు, కర్ణాటకలో 467, ఉత్తరప్రదేశ్‌లో 231, ఉత్తరప్రదేశ్‌లో 227 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో మూడు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఒకరు మరణించారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 77కి ఎగబాకింది. ఇక ఇప్పటి వరకూ 9,556 మంది కరోనా నుంచి కోలుకున్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి: చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి




**మహబూబాబాద్, జూన్ 12:** బడీడు పిల్లలను బడులు చేర్పించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి నెహ్రూ సెంటర్ వరకు ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు న్యాయమూర్తుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను ప్రతి ఒక్కరిని బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలలు చదువుకుంటేనే దేశ భవిష్యత్తు మంచిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులను పనులకు పంపకుండా బడులకు పంపించాలని అప్పుడే విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంది ప్రగతికి దోహదపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు ఐసీడీఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు..
# ముగ్గురు యువకుల మృతి



**-నలుగురికి తీవ్ర గాయాలు.. రంగారెడ్డి జిల్లా యాచారంలో ఘటన**

**యాచారం, మూసాపేట,**
స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణమైన యువకులు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రా వెల్స్ బస్సు ఢీకొనడంతో ముగ్గురు మరణించ ˊగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మహ బూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండకు చెందిన వాస సాయితేజ, పవన్‌కుమార్, రాఘవేందర్, శివకుమార్‌గౌడ్, సాయికుమార్, మేకల సందీప్, శివకుమార్ స్నేహితులు, దాయాదులు. వీరంతా హైదరా బాద్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే, తమ స్నేహితుడు వాస శివకుమార్ పుట్టినరోజు వేడుకల కోసం వీరంతా మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ సమీపంలోని వైజాగ్‌కాలనీకి వెళ్లారువేడుకల అనంతరం తిరిగి వస్తుండగా అర్ధరాత్రి యాచారం మండలం మాల్ వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో కారులోని ఏడుగురిలో సాయితేజ(24), పవన్‌కుమార్ (26), రాఘవేందర్ (22) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఒకరైన పవన్ కుమార్(26)కు భార్య వరలక్ష్మి, కుమార్తె దీక్షిత(1), తల్లిదండ్రులు ఉన్నారు. కాంక్రీట్ మిషన్ ఆపరేటర్‌గా పని చేసే పవనే ఆ కుటుంబానికి ఆధారం. పవన్ భార్య వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. ఇక, సాయితేజ డ్రైవర్‌గా, రాఘవేందర్ కోళ్ల పరిశ్రమలో పని చేస్తున్నారు.

# మహిళకు షాకిచ్చిన స్నేహితురాలు.. బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి పర్సు చోరీ





**హైదరాబాద్** ఉద్యోగం చేసే ఇద్దరు మహిళలు ఒకే ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. గదిలో బీరువా లేకపోవడంతో ఓ మహిళ తన నగలను పర్సులో పెట్టి పనిమీద వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి తిరిగొచ్చేసరికి నగలు పర్సు మాయం కావడంతో ఆమె షాకైపోయింది. తనతో పాటు ఉంటున్న మహిళ, ఆమె బాయ్‌ఫ్రెండ్ కారణమని భావించి చివరకు పోలీసులను ఆశ్రయించింది. నగరంలోని వెంగళరావు నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే..శైలజ అనే మహిళ బంజారాహిల్స్‌లోని ఓ హొటల్‌లో పనిచేస్తుంటుంది. ఎల్లారెడ్డిగూడ లోని అద్దె గదిలో ఉంటోంది. శైలజ తోపాటు అదే గదిలో కలిసి ఉంటున్న సౌభాగ్య అనే మరో మహిళ కూడా ఉంటోంది. అద్దె గదిలో బీరువా లేకపోవడంతో శైలజ తన మంగళసూత్రం, చెవి కమ్మలు, గాజులు, చంద్రహారం, నల్లపూసల దండ, కొంత డబ్బును పర్సులో ఉంచి ఉద్యోగానికి ఇటీవల వెళ్ళింది.ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సౌభాగ్య తన బాయ్‌ఫ్రెండ్‌ను ఇంటికి పిలిపించుంది. ఆ తరువాత సాయంత్రానికి ఇంటికి వచ్చిన శైలజ తన పర్సు కనిపించకపోవడంతో షాకైపోయింది. సౌభాగ్య, ఆమె బాయ్‌ఫ్రెండ్‌లే ఈ చోరీకి పాల్పడి ఉంటారని భావించిన శైలజ చివరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# బడి గంట మోగింది ఆట..పాటలకు ఇక సెలవు



**కరీంనగర్ టౌన్,** వేసవి సెలవులతో ఇన్నాళ్లు ఎంజాయ్ చేసిన పిల్లలు ఇకపై పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేందుకు ఇప్పటికే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి బడీడు, బడిమానేసిన పిల్లలను, కొత్త విద్యార్థులను చేర్పించే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. మరోవైపు ప్రైవేట్ పాఠశాలల్లో జూన్ 1 నుంచి ప్రవేశాలు తీసుకుంటున్నారు. ప్రతియేడు మాదిరిగానే ఈ విద్యాసంవత్సరంలోనూ జూన్ 11 వరకు వేసవి సెలవును ప్రకటించిన ప్రభుత్వం 12వ తేదీ గురువారం నుంచి పాఠశాలల పునః ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి 4.15 వరకు పనిచేస్తాయి. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు హైస్కూల్స్ పనివేళలుగా ప్రభుత్వం ప్రకటించింది.ఫ అమ్మ ఆదర్శ బడులకు నూతన హంగులురాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అవసరమైన నిర్మాణాలను చేపట్టింది. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి మిగిలిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చక్కటి ఫర్నీచర్, మంచినీటి సౌకర్యం, విద్యుద్దీకరణ, భవనాల మరమ్మతులు, రంగులు వేయడం వంటి వాటితో నూతన హంగులతో భవనాలను తీర్చిదిద్దుతుంది. ఇప్పటికే ఈ పనులు జిల్లాలో దాదాపు పూర్తయ్యాయి. జిల్లాలో 651 ప్రభుత్వ పాఠశాలలు, 11 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. నేడు అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం– ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాఠశాలలను ఆకర్షణీయంగా అలంకరించాలి. పండుగ వాతావరణం కల్పించి విద్యార్థులతో కలిసి రంగోళి కార్యక్రమం నిర్వహించాలి.–తల్లిదండ్రులు,కమిటీలను ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పూర్తి చేసిన పనులపై అవగాహన కల్పించాలి.–ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలి.–పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బక్కులు, యూనిఫామ్, షూస్ పంపిణీ చేయాలి.– గత విద్యాసంవత్సరంలో చదువులు, క్రీడలు, ఇతర రంగాల్లో రాణించిన విద్యార్థుల విజయగాథలను వివరించడంతోపాటు ఆ పిల్లల తల్లిదండ్రులను అభినందించాలి.

# శత్రుదేశ డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు..
# వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం




**ఉక్రెయిన్** పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తో ంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది.ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

# ట్రాఫిక్ ఉల్లం‘ఘనులు’.. హైదరాబాద్ పోలీస్ వాహనాలపై 17 వేల చలాన్లు పెండింగ్‌లో..



**హైదరాబాద్** రూల్స్ పెట్టేది సామాన్యుల కోసం.. మా కోసం కాదు అన్నట్లుంది నగరంలో పోలీసుల తీరు. సామాన్యులకు ట్రాఫిక్ నియమని బంధనల గురించి వివరించి.. వాటిని పాటించేలా చూడటమే కాక.. ఉల్లంఘిస్తే భారీ మొత్తం చలాన్లు విధించే పోలీసులు.. తమ విషయానికి వచ్చేసరికి ఈ రూల్స్ మాకు వర్తించవు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వాహనాలకు సంబంధించి ఏ చిన్న డాక్యుమెంట్ లేకపోయినా, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినా భారీగా జరిమానా విధించే అధికారులు తాము మాత్రం వాటికి మినహాయింపు అంటున్నారు. హైదరాబాద్ పోలీసు వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చూస్తే.. దిమ్మతిరిగి పోవాల్సిందే. వేల చలాన్లు పెండింగ్‌లో ఉండగా వీటి విలువ కోటీ రూపాయల పైమాటే అని తెలుస్తోంది. మరి వీటిని ఎవరూ చెల్లించాలి.. మాఫీ చేస్తారా అంటే..హైదరాబాద్ పోలీసు వాహనాలపై ఏకంగా 17, 391 చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక పెండింగ్ చలాన్ల మొత్తం అక్షరాల 69, 67, 885 రూపాయలు. ఇది ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు నమోద యిన చలాన్లు, జరిమానా వివరాలు. హైదరాబాద్ ట్రాఫిక్ మెన్‌గా గుర్తింపు పొందిన లోకేందర్ సింగ్.. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా.. ఈ అంశం వెలుగులోకి వచ్చిం ది. పైగా వీటిల్లో కొన్ని చలాన్లు 2017 నుంచి పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది.ఇక్కడ మరో ఆసక్తికర అంశం ఏంటంటే.. మోటార్ వాహనాల చట్టం 2019లోని సెక్షన్ 210 ప్రకారం, నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులే.. వాటిని ఉల్లంఘిస్తే, వారికి రెండు రెట్లు జరిమానా విధించవచ్చని పేర్కొంది. ఈ ప్రకారం చూసుకుంటే పోలీసు శాఖకు రూ. 1.36 కోట్లు వరకు జరిమానా తప్పదని అర్థం అవుతోంది.

# షికాగోలో ఐస్ వ్యతిరేక ఆందోళనలు..
# నిరసనకారులపైకి దూసుకెళ్లిన కారు.



**షికాగో** లో అక్రమ వలసదారుల అరెస్టులకు వ్యతిరేకంగా లాస్ ఏంజిలిస్‌లో ప్రారంభమైన నిరసనలు దేశవ్యా ప్తంగా విస్తరించాయి. వలసల పట్ల అధ్యక్షుడు ట్రంప్ చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా గత ఐదు రోజులుగా వేలాదిగా జనం వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొంటున్నారు. ఆస్టిన్, న్యూయార్క్, షికాగో, సియాటెల్, డాలస్, కెంటకీ, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో, డాలస్, బోస్టన్, పోర్ట్‌ల్యాండ్, ఫిలడెల్ఫియా, సియాటెల్, అట్లాంటా, లాస్ వెగాస్ తదితర నగరాల్లో నిరసనకారులు ఐస్ దాడులకు వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్నారు. ప్రస్తుతం ఈ నిరసనలు అమెరికా వ్యాప్తంగా విస్తరించి తీవ్ర రూపం దాల్చాయి .షికాగోలో వెయ్యి మందికి పైగా నిరసనకారులు పెద్ద ఎత్తున కవాతు నిర్వహించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారు. దేశ బహిష్కరణ చర్యలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అక్కడ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఈస్ట్ మన్రో స్ట్రీట్‌లో నిరసలను తెలుపుతున్న వారిపైకి ఓ కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో 66 ఏళ్ల మహిళ తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు. మరోవైపు కారు నిరసనకారులపైకి దూసుకెళ్లిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

# బెంగాల్‌లో హింస.. 40 మంది అరెస్టు



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగనాస్ జిల్లాలో హింస చోటుచేసుకున్నది. రెండు వర్గాల ప్రజలు విధ్వంసానికి దిగారు. మిటాబ్రుజ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రబీంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న మహేస్తల ప్రాంతంలో నిర్మించిన శివాలయాన్ని కొందరు ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న ఆక్రమిత ప్రాంతంలో కొందరు షాపులు ఏర్పాటు చేయడంతో గొడవ జరిగింది. వివాదాస్పద భూమి విషయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. రెండు వర్గాల ప్రజలు రాళ్లు రువ్వుకున్నారు. ఓ మోటారు సైకిల్‌కు నిప్పుపెట్టారు. ఘర్షణలను అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు గాయపడ్డారు.మహేస్తల హింసకు చెందిన కేసులో బెంగాల్ పోలీసులు ఇప్పటి వరకు 40 మందిని అరెస్టు చేశారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ హింసకు చెందిన ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి తన ఎక్స్ అకౌంట్‌లో ఈ హింసపై స్పందించారు. ఆయన ఓ వీడియోను పోస్టు చేశారు. మహేస్తలలోని వార్డు నెంబర్ 7లో శివాలయాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ ఆధీనంలో ఉన్న భూమిని అల్లరిమూకలు ఆక్రమించినట్లు పేర్కొన్నారు. ఆలయం వద్ద హిందువుల షాపులను, తులసీ కోటను ధ్వంసం చేశారని ఆరోపించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..